దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి: 3 | సంచిక : 255 | బుధవారం 23. 9. 2026 | ఎడిటర్ వేముల అయోధ్య రాములు | పేజీలు 4 | వెల: 5.00

## హైదరాబాద్‌కు వాయుగుండం ఎఫెక్ట్..

**తొలి సమయం హైదరాబాద్**
హైదరాబాద్‌లో వాతావరణం ఒక్కసారిగా మారింది. ఆకాశం మొత్తం మేఘావృతమయ్యింది. పెద్దఎత్తున ఉరుములు మెరుపులతో వర్షం ప్రారంభమైంది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిల్మ్‌నగర్ మల్కాజిగిరి,నేరెడ్ మెట్‌తో పాటు ఇతర ప్రాంతాలలో కుండపోతగా వాన కురుస్తోంది. భారీగా వాన నీరు రోడ్లపైకి చేరడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌కు వాయుగుండం ఎఫెక్ట్ ఉందని దీంతో అధికారులు కీలక హెచ్చరిక జారీ చేశారు. మరో రెండు గంటలపాటు పెద్దఎత్తున వర్షం పడే అవకాసశం ఉందని కనుక అత్యవసరమైతే తప్ప బయిటకు రాకూడదని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక జారీ చేశారు. హైదరాబాద్ నగరంలో భారీ వర్షం కురుస్తున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్ పరిధిలోని మూడు మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లు, హైడ్రా, పోలీసు కమిషనర్లు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు



## 23 అర్ధరాత్రి వరకే మహా గణపతి దర్శనం

హైదరాబాద్: ఖైరతాబాద్ శ్రీ పంచముఖ సంకటహర మహా గణపతి దర్శనానికి 23వ తేదీ అర్ధరాత్రి 12 గంటల వరకే అనుమతి ఉంటుందని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. 24 నుంచి నిమజ్జన ఏర్పాట్ల నేపథ్యంలో భక్తుల దర్శనాలను నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. నిమజ్జన మహోత్సవం 25వ తేదీ ఉదయం ప్రారంభమవుతుందని వివరించారు. కాగా, ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జన మార్గాన్ని సోమవారం అధికారులు, పోలీసులు, వివిధ శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించారు. 25న శోభాయాత్ర రీత్యా రాజ్‌దూత్ చౌరస్తా, ఎక్బాల్ మినార్, తెలుగు తల్లి చౌరస్తా, సచివాలయం ముందు నుంచి ఎన్టీఆర్ జిల్లా మార్గ్ వరకు ఏర్పాట్లను పర్యవేక్షించారు. పంజగుట్ట, సైఫాబాద్ ఏసీపీలు, ఖైరతాబాద్, సైఫాబాద్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు, అధికారులు పాల్గొన్నారు.

## దానం అనర్హత పిటిషన్‌పై రేపు సుప్రీంలో విచారణ

న్యూఢిల్లీ: పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో తనపై తెలంగాణ హైకోర్టు విధించిన అనర్హత వేటును సవాల్ చేస్తూ ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై బుధవారం విచారణ జరగనుంది. ఈ కేసును అత్యవసరంగా విచారించాలన్న దానం తరఫు న్యాయవాది విజ్ఞప్తి, విచారణను బుధవారం చేపట్టాలన్న ప్రతివాదుల అభ్యర్థన మేరకు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ నిర్ణయం తీసుకుంది. సోమవారం దానం తరఫు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ ఈ వ్యవహారాన్ని ధర్మాసనం ముందు మెన్షన్ చేశారు. సిట్టింగ్ ఎమ్మెల్యేపై హైకోర్టు అనర్హత వేటు వేసిందని, వాస్తవానికి స్పీకర్ ఆ పిటిషన్‌ను ముందే తిరస్కరించారని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. పార్టీ తరఫున కాకుండా వేరొకరి ఫిర్యాదు మేరకు ఈ



పరిణామాలు చోటుచేసుకున్నాయన్నారు. ఒకవేళ కేంద్ర ఎన్నికల సంఘం ఉప ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేస్తే ఇబ్బందులు వస్తాయని, కాబట్టి మంగళవారమే ఈ కేసును అత్యవసరంగా విచారించాలని కోరారు. అయితే, ప్రతివాదుల తరఫు న్యాయవాది కల్పించుకుని.. ఈ విచారణను మంగళవారం కాకుండా బుధవారం చేపట్టాలని కోరారు. అనంతరం ధర్మాసనం విచారణ బుధవారం చేపడతామని స్పష్టం చేసింది.

హైకోర్టు తీర్పుపై శనివారం మధ్యాహ్నం సుప్రీంకోర్టులో దానం నాగేందర్ ఎస్‌ఎల్‌పీ దాఖలు చేశారు. ఎమ్మెల్యేల అనర్హత వ్యవహారంలో స్పీకర్ తీసుకునే నిర్ణయాలను న్యాయస్థానాలు సమీక్షించడానికి వీల్లేదన్నది ఆయన ప్రధాన వాదన. స్పీకర్ తీసుకున్న నిర్ణయం సరైనదేనని, అందులో ఆర్టికల్ 226 కింద హైకోర్టు జోక్యం చేసుకోకూడదని అప్పీలులో పేర్కొన్నారు. తాను బీఆర్ఎస్ సభ్యత్వాన్ని వదులుకోలేదని, కాంగ్రెస్ సభ్యత్వం కూడా తీసుకోలేదని స్పష్టం చేశారు. కేవలం మెడలో మూడు రంగుల కండువా వేసుకున్నంత మాత్రాన కాంగ్రెస్‌లో చేరినట్లు కాదన్నారు. దానం పిటిషన్‌పై నిర్ణయం తీసుకునే ముందు తమ వాదనలు కూడా వినాలని కోరుతూ ఏలేటి మహేశ్వర్‌రెడ్డితోపాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సుప్రీంకోర్టులో కేవియట్ పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే.



# అణగారిన వర్గాల అభ్యున్నతే సర్కారు లక్ష్యం!

### దళితులు, గిరిజనులు, ఆదివాసీల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి

- అట్రాసిటీ బాధితుల పరిహారానికి 'గ్రీన్ ఛానెల్'
- 73 గ్రామాలపై ప్రత్యేక నిఘా పెట్టాలని పోలీసులకు ఆదేశం
- విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధితోనే సమాజంలో మార్పు
- రాజకీయాలకు అతీతంగా అందరం కలిసి పనిచేద్దాం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం

**తొలి సమయం హైదరాబాద్** దళితులు, గిరిజనులు, ఆదివాసీల సర్వాంగీణ అభివృద్ధి, హక్కుల పరిరక్షణే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పూర్తి చిత్తశుద్ధితో పనిచేస్తోందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి ద్వారానే సమాజంలో గుణాత్మక మార్పు వస్తుందని, ఎస్సీ, ఎస్టీ వర్గాలపై జరుగుతున్న అణిచివేతను అధిగమించేందుకు రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. బుధవారం సచివాలయంలో షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల అత్యాచారాల నిరోధక చట్టం అమలుపై సీఎం అధ్యక్షతన అత్యున్నత స్థాయి నిఘా, పర్యవేక్షణ కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉమ్మడి

వివరాలు 2లో..

### విమానాశ్రయాల్లో తెలంగాణ ముద్ర

- ఆదిలాబాద్, వరంగల్ ఎయిర్‌పోర్టుల్లో సంస్కృతి ప్రతిబింబించాలి
- ఢిల్లీ తెలంగాణ భవన్‌కూ ప్రత్యేక శిల్ప, వాస్తు కళ
- కాకతీయ కళాతోరణం, రామప్ప, పిల్లలమర్రి ఆలయాల స్ఫూర్తితో డిజైన్లు
- సీఎం రేవంత్‌రెడ్డి



# జాతీయ వేదికపై తెలుగు సినిమా జయకేతనం

### 72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల ప్రదానోత్సవం వైభవం

- తెలుగు చిత్రాలకు తొమ్మిది పురస్కారాలు
- 'కల్కి 2898 ఏడీ', 'పుష్ప-2', '35' చిత్రాలకు రెండేసి
- ఉత్తమ తెలుగు చిత్రంగా 'కమిటీ కుర్రోళ్లు'
- మమ్ముట్టి, కార్తిక్ ఆర్యన్‌కు ఉత్తమ నటుల పురస్కారం
- యామీ గౌతమ్‌కు ఉత్తమ నటి.. అనంత్ నాగ్‌కు ఫాల్కే పురస్కారం



వివరాలు సినిమా పేజీలో

# ఎర్రవల్లి సర్వేలో ట్విస్ట్!

- సర్వే నంబర్ 325లో మా భూములు కలిపేశారు
- శివారు వెంకటాపూర్ రైతుల ఆందోళన
- అధికారుల నిర్లక్ష్యంతో 113 ఎకరాలు విలీనం!
- న్యాయం చేయాలని అధికారులకు విజ్ఞప్తి

3



## తక్షణమే నిధులు విడుదల చేయండి.. మంత్రి ఆదేశం

**తొలి సమయం హైదరాబాద్** భూసేకరణ, పునరావాసం--పునర్వ్యవస్థీకరణకు ఇప్పటికే విడుదల చేసిన రూ. 813 కోట్లను ఎలాంటి జాప్యం లేకుండా సంబంధిత రైతులకు అందించాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి జిల్లా కలెక్టర్లు, నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ, పునరావాసం--పునర్వ్యవస్థీకరణ పనులు, పరిహారం చెల్లింపుల పురోగతిపై సోమవారం రాష్ట్ర సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్‌రాజ్, ఆర్థిక శాఖ కార్యదర్శి సందీప్ సుల్తానియా, భూసేకరణ కమిషనర్ శివకుమార్‌నాయుడు, జిల్లా కలెక్టర్లు, నీటిపారుదల శాఖ



ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ఇప్పటివరకు భూసేకరణ, పునరావాసం--పునర్వ్యవస్థీకరణకు సంబంధించి రూ.3,101 కోట్ల విలువైన టోకెన్లు సమర్పించగా, ప్రభుత్వం రూ.2,504 కోట్లు విడుదల చేసినట్లు అధికారులు సమావేశంలో వివరించారు. ప్రస్తుతం జిల్లా స్థాయిలో చెల్లింపులకు పెండింగ్‌లో ఉన్న రూ.813 కోట్లలో రూ.502 కోట్లు భూసేకరణ అధికారుల వద్ద, మరో రూ.311 కోట్లు జిల్లా కలెక్టర్ల వద్ద ఉన్నట్లు తెలిపారు. ఈ పరిస్థితిపై మంత్రి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నిధులు విడుదలైన తరువాత అవి తప్పనిసరిగా భూములు కోల్పోయిన రైతులకు చేరాలని స్పష్టం చేశారు. కలెక్టర్లు వ్యక్తిగతంగా చొరవ తీసుకొని రైతులతో సంప్రదింపులు జరపడంతోపాటు అవార్డుల ప్రక్రియను పూర్తి చేసి పరిహారం చెల్లింపులను వేగవంతం చేయాలని ఆదేశించారు. "ప్రభుత్వం విడుదల చేసిన డబ్బు భూములు కోల్పోయిన రైతులకు చేరాల్సిందే.

### ఇక సబ్బులు, షాంపూలపై వెజ్.. నాన్ వెజ్ ముద్ర

- కేంద్రం కొత్త నిబంధనలు

4





## మావోయిస్టుల డంప్ లభ్యం

చత్తీస్‌గఢ్‌లో భారీగా ఆయుధాలు, మందుగుండు సామగ్రి స్వాధీనం

2

### జూరాల వెళ్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అడ్డగింత

**జడ్చర్ల వద్ద పోలీసుల అదుపులోకి..**

**ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజం**

జూరాల ప్రాజెక్టు పరిధిలో సాగునీరు అందక ఆందోళన బాట పట్టిన రైతులకు సంఘీభావం తెలిపేందుకు బయలుదేరిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని జడ్చర్ల వద్ద పోలీసులు అడ్డుకుని అదుపులోకి తీసుకున్నారు.

ప3



## పెబ్బేరు జర్నలిస్ట్ కాలనీలో అధ్వాన్నంగా రోడ్డు



**తొలి సమయం పెబ్బేరు సెప్టెంబర్ 22**

వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలోని జర్నలిస్ట్ కాలనీ రోడ్డు పరిస్థితి అత్యంత దారుణంగా తయారైంది. రోడ్డు మొత్తం గుంతలమయంగా, బురదమయంగా మారి వాహనదారులు, ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. చిన్నపాటి వర్షం కురిస్తే చాలు రోడ్డుపై నీళ్లు నిలిచి బురద గుంతలుగా మారుతోంది. ఫోటోలో కనిపిస్తున్నట్లు రోడ్డుపై నీళ్లు నిలిచి వాహనాలు కూరుకుపోతున్నాయి. ద్విచక్ర వాహనదారులు జారిపడి ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ రోడ్డు కేవలం జర్నలిస్టుల కోసం మాత్రమే కాదు, ప్రతి శనివారం వనపర్తి నుండి పెబ్బేరు సంతకు వచ్చి వెళ్లే వందలాది మంది రైతులు, వ్యాపారులు, ప్రజలు ఇదే ప్రధానదారినిఉపయోగిస్తున్నారు. అధ్వాన్న రోడ్డుతో సంతకు వచ్చే రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోజులు గడుస్తున్నా ఈ రోడ్డును పట్టించుకునే నాధుడే లేడని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు,ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే సీసీ రోడ్డు లేదా తారు రోడ్డు వేయాలని జర్నలిస్ట్ కాలనీ వాసులు, ప్రజలు కోరుతున్నారు.

## రైతు సమస్యలపై స్పందించిన కేటీఆర్ కృతజ్ఞతలు తెలిపిన టిఆర్ఎస్ మండల నాయకులు

- **పెబ్బేరు ఉమ్మడి మండల టిఆర్ఎస్ టీం కీ కూడా, ప్రోగ్రామ్ సక్సెస్ చేసినందుకు శుభాకాంక్షలు తెలియజేసిన కేటీఆర్**
- **మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి గారితో కలిసి ఈ రోజు టిఆర్ఎస్ భవన్ లో , కేటీఆర్ గారిని కలవడం జరిగింది.**



**తొలి సమయం పెబ్బేరు సెప్టెంబర్ 22**

ఇటీవల శనివారం హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి ఇబ్బందులపై స్పందించి మాట్లాడిన టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ రోజు హైదరాబాద్‌లో కలిసి కృతజ్ఞతలుతెలియజేయడం జరిగింది. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ, వారి అంశాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లేందుకు కేటీఆర్ గారు స్పందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. రైతుల సమస్యలపై ప్రజాప్రతినిధులు స్పందించి, సంబంధిత అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.రైతుల సమస్యలు, వారి అవసరాలు మరియు స్థానికంగా ఎదురవుతున్న ఇబ్బందులపై కేటీర్ గారితో ఈ సందర్భంగా చర్చించడం జరిగింది. రైతులకు సంబంధించిన అంశాలను నిరంతరం ప్రజల దృష్టికి తీసుకెళ్లి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా రైతుల సమస్యలపై స్పందించినందుకు కేటీర్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## రైతులందరూ ఫార్మర్ ఐడీ నమోదు చేసుకోవాలి

**సెప్టెంబర్ 22 నుంచి 30 వరకు గ్రామాల్లో ప్రత్యేక కార్యక్రమం**




**తొలి సమయం/కొత్తగూడ: మహబూబాబాద్:22 సెప్టెంబర్ 2026**

రైతులకు ప్రభుత్వ వ్యవసాయ పథకాలు, సేవలను మరింత పారదర్శకంగా, సులభంగా అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అగ్రిస్టాక్ (**AgriStack Telangana**) కార్యక్రమంలో భాగంగా రైతు రిజిస్ట్రేషన్ (**Farmer ID**) ప్రక్రియను ప్రారంభించినట్లు వ్యవసాయ శాఖ అధికారి అబ్దుల్ మాలిక్ తెలిపారు.

సెప్టెంబర్ 22 నుంచి 30వ తేదీ వరకు గ్రామాల్లో రైతు రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు.

రైతు రిజిస్ట్రేషన్ ద్వారా రైతుల భూములు, పంటల వివరాలను నమోదు చేయడంతో పాటు భవిష్యత్తులో వివిధ ప్రభుత్వ వ్యవసాయ పథకాలు, సేవలు, సబ్సిడీలు పొందేందుకు ఈ ఫార్మర్ ఐడీ ఉపయోగపడుతుందని తెలిపారు. వరి, పత్తి, మొక్కజొన్న తదితర పంటల వివరాలను నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

అలాగే ఖీఖీూ (**Framework for Fertilizer Sales App**) ద్వారా ఎరువుల కొనుగోళ్లకు, బ్యాంకుల ద్వారా పంట రుణాలు పొందేందుకు రైతు రిజిస్ట్రేషన్ ఉపయోగకరంగా ఉంటుందని అధికారులు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వ్యవసాయ పథకాలు, సేవలను పొందడంలో కూడా ఫార్మర్ ఐడీ కీలకంగా మారనుందని వివరించారు.

రైతులు గ్రామాల్లో నిర్వహించే రిజిస్ట్రేషన్ కార్యక్రమానికి ఆధార్ కార్డు, భూమి పాస్‌బుక్ తదితర అవసరమైన పత్రాలతో హాజరై తమ వివరాలను నమోదు చేసుకోవాలని వ్యవసాయ శాఖ సూచించింది. రిజిస్ట్రేషన్ పూర్తయిన అనంతరం ప్రతి రైతుకు ప్రత్యేక ఖీుతీఎవతీ ×ఐ చీబఎఎవతీ కేటాయించబడుతుందని తెలిపారు.

రైతులందరూ సెప్టెంబర్ 30లోగా రైతు రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకుని, భవిష్యత్తులో అందుబాటులోకి వచ్చే వ్యవసాయ సేవలను సులభంగా పొందాలని వ్యవసాయ శాఖ అధికారులు కోరారు.

## సూగూరులో ఆరు నెలల చిన్నారికి డెంగ్యూ- ఇంటిని సందర్శించిన డిఎంహెచ్వో భాస్కర్ నాయక్







**తొలి సమయం పెబ్బేరు సెప్టెంబర్ 22**

పీహెచ్సి ఈ రోజు పెబ్బేరు మండలంలోని సుగూరు గ్రామంలో ఉన్న ఆరు నెలల చిన్నారికి డెంగ్యూ పాజిటివ్ రావడం వలన వారి ఇంటినీ సందర్శించిన శ్రీ.గౌ. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్ సార్ గారు. వారు మాట్లాడుతూ చిన్నారి ఆరోగ్యంగా ఉంది అని, అలాగే ఇంటి ఆవరణలో నీరు నిల్వ ఉండడం వలన దోమలు పెరిగే అవకాశం ఉంటుందని, ఎప్పటికప్పుడు నీరు నిలవకుండా చుసుకోవాలి, గ్రామములో ఆంటీ లార్వా సర్వే ప్రతి రోజు చెయ్యాలని అక్కడ ఉన్న వైద్య సిబ్బంది కి చెప్పినారుఇట్టి కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ వంశీ కృష్ణ సార్ గారు, ఆరోగ్య విస్తరణ అధికారి దామోదర్, హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ నరసింహారావు, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, తిరుపతయ్య, మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెబ్బేరు జూనియర్ కళాశాలలో హెచ్ఐవి పై అవగాహన

**తొలి సమయంపెబ్బేరు సెప్టెంబర్ 22**

ప్రభుత్వ జూనియర్ కళాశాల పెబ్బేర్‌లో ఎన్జీవో స్వచ్ఛంద సంస్థ సభ్యులు శేఖర్, కవిత ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల పెబ్బేరు విద్యార్థులకు హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఐవీ అంటే ఏమిటి, అది ఏ విధంగా వ్యాపిస్తుంది, వ్యాప్తిని నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు వివరించారు. ఎన్జీవోస్ హెల్త్ ప్రోగ్రాం సభ్యుడు శేఖర్ మాట్లాడుతూ హెచ్ఐవీ వ్యాప్తిని అరికట్టేందుకుఆరోగ్యకరమైన జీవన విధానాన్ని పాటించాలని,అవసరమైనప్పుడు వైద్యుల సలహాతో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కలిసి భోజనం చేయడం, కరచాలనం చేయడం, మాట్లాడటం, పక్కన కూర్చోవడం వంటి సాధారణ సంబంధాల వల్ల హెచ్ఐవీ వ్యాపించదని తెలిపారు.



హెచ్ఐవీతో జీవిస్తున్న వ్యక్తుల పట్ల వివక్ష చూపకుండా, వారిని గౌరవంతో మరియు మానవతా దృక్పథంతో చూడాలని విద్యార్థులకు సూచించారు. సరైన అవగాహన, జాగ్రత్తలు మరియు వైద్య చికిత్స ద్వారా హెచ్ఐవీని నియంత్రించుకోవచ్చని స్వచ్ఛంద



సంస్థ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఓబుల్ రెడ్డి, విద్యార్థుల కౌన్సిలర్ సి. కృష్ణయ్య,అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# లగ్జరీ కారు.. అయినా ప్రాణాలకేది భద్రత?

- **డివైడర్‌ను ఢీకొని మంటల్లో చిక్కుకున్న డాక్టర్ జగదీశ్..**
- **ప్రమాదం లేవనెత్తుతున్న ప్రశ్నలు**

**తొలిసమయం, సూర్యాపేట జిల్లా। సెప్టెంబర్ 22:**

ఖరీదైన కారు.. అత్యాధునిక భద్రతా సదుపాయాలు.. అయినా ప్రమాదం జరిగినప్పుడు ప్రాణాలను కాపాడలేకపోతే భద్రతా ప్రమాణాలపై ప్రశ్నలు తలెత్తడం సహజమే. సూర్యాపేట-ఖమ్మం జాతీయ రహదారిపై పిల్లలమర్రి సమీపంలో న్యూరో సర్జన్ డాక్టర్ కాసకుర్తి జగదీశ్ మృతి ఘటన ఇప్పుడు వాహన భద్రతపై చర్చకు దారితీస్తోంది. సెప్టెంబర్ 20న ఉదయం సుమారు 7.15 గంటల సమయంలో ఆయన ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టిన అనంతరం మంటలు చెలరేగాయి. కారు పూర్తిగా దగ్ధం కాగా డాక్టర్ జగదీశ్ ప్రాణాలు కోల్పోయారు.

**ప్రమాదానికి అసలు కారణమేంటి?**

ఈ ప్రమాదానికి ఖచ్చితమైన కారణాలు ఇంకా దర్యాప్తులోనే ఉన్నాయి. ప్రాథమికంగా నిద్రమత్తు లేదా నిద్రలేమి కారణంగా వాహనంపై నియంత్రణ కోల్పోయి ఉండవచ్చనే అనుమానాలు వ్యక్తమయ్యాయి. సీసీటీవీ దృశ్యాల్లో కారు ఒక్కసారిగా లేన్‌లు దాటి డివైడర్‌ను ఢీకొన్నట్లు తెలుస్తోంది. అయితే ఇవి ప్రాథమిక పరిశీలనలే కాగా, ప్రమాదానికి తుది కారణాన్ని దర్యాప్తు పూర్తయిన తర్వాతే నిర్ధారించాల్సి ఉంటుంది.

**ఢీకొన్న వెంటనే మంటలు.. బయటపడే అవకాశం ఎందుకు లేకపోయింది?**

ప్రమాదం అనంతరం కొద్దిసేపటికే కారులో మంటలు చెలరేగి వేగంగా వ్యాపించడంతో వాహనం పూర్తిగా దగ్ధమైంది. డాక్టర్ జగదీశ్ కారులోనే చిక్కుకుపోయారు. దీంతో ప్రమాదం తర్వాత వాహనంలో ఉన్న వ్యక్తి అత్యవసరంగా బయటపడేందుకు ఎంత సమయం లభించింది? తలుపులు, ఎమర్జెన్సీ ఎగ్జిట్ వ్యవస్థలు ఎలా పనిచేశాయి? మంటలు ఇంత వేగంగా వ్యాపించడానికి



కారణాలేమిటి? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అయితే వీటిలో ఏదైనా వాహన లోపం వల్లే జరిగిందని ప్రస్తుతం నిర్ధారించలేం. వాహనం సాంకేతిక పరిస్థితి, ప్రమాదం జరిగిన తీరు, అగ్నిప్రమాదానికి కారణాలు వంటి అంశాలపై నిపుణుల పరిశీలన అవసరం.

**ఖరీదైన కారు ఉంటే భద్రతకు హామీనా?**

ఈ ఘటన ఒక ముఖ్యమైన విషయాన్ని గుర్తుచేస్తోంది. కారు ధర ఎంత ఎక్కువ అన్నది మాత్రమే భద్రతకు ప్రమాణం కాదు. డ్రైవర్ అప్రమత్తత, వేగ నియంత్రణ, సీటుబెల్ట్ వినియోగం, టైర్ల పరిస్థితి, వాహన నిర్వహణ, డ్రైవింగ్ సమయంలో అలసట లేకుండా చూసుకోవడం వంటి అంశాలు కూడా ప్రాణరక్షణలో కీలక పాత్ర పోషిస్తాయి. ముఖ్యంగా తెల్లవారుజామున లేదా సుదీర్ఘ ప్రయాణాల్లో నిద్రమత్తును ఏమాత్రం నిర్లక్ష్యం చేయకూడదు. అలసటగా అనిపిస్తే వాహనాన్ని సురక్షిత ప్రదేశంలో నిలిపి విశ్రాంతి తీసుకోవడం అత్యవసరం.

**ప్రమాదం తర్వాతి కొన్ని క్షణాలే కీలకం**

వాహనంలో ప్రయాణించే ప్రతి ఒక్కరికీ ప్రమాదం జరిగినప్పుడు ఎలా స్పందించాలో అవగాహన ఉండాలి. సీటుబెల్ట్, డోర్ లాక్‌లు, ఎయిర్‌బ్యాగ్‌లు, అత్యవసర భద్రతా వ్యవస్థలను క్రమం తప్పకుండా తనిఖీ చేయడంతో పాటు, అవసరమైతే సీట్‌బెల్ట్ కట్టర్, గ్లాస్ బ్రేకర్ వంటి అత్యవసర పరికరాలు అందుబాటులో ఉంచుకోవడం ఉపయోగకరం.

అయితే వీటి వినియోగంపై సరైన అవగాహన కూడా అవసరం. ప్రమాదం జరిగిన వెంటనే పరిస్థితిని అంచనా వేసి, సాధ్యమైనంత త్వరగా వాహనం నుంచి బయటపడటం, ఇతర ప్రయాణికులకు సహాయం చేయడం, అత్యవసర సేవలకు సమాచారం అందించడం వంటి చర్యలు కీలకం.

**జాతీయ రహదారులపై భద్రతకు మరింత ప్రాధాన్యం**

వాహనదారుల జాగ్రత్తలతో పాటు రహదారి భద్రత కూడా అంతే ముఖ్యం. ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాలను గుర్తించి డివైడర్ల వద్ద రిఫ్లెక్టర్లు, సరైన లైటింగ్, హెచ్చరిక బోర్డులు, రహదారి సూచికలు ఏర్పాటు చేయడంతో పాటు అత్యవసర వైద్య సేవలు వేగంగా అందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

**ఒక్క ప్రమాదం.. ఎన్నో ప్రశ్నలు**

డాక్టర్ జగదీశ్ మృతి ఘటన కేవలం ఒక రోడ్డు ప్రమాదంగా ముగిసిపోకుండా.. ప్రమాదం జరిగినప్పుడు అత్యాధునిక వాహనాల భద్రతా వ్యవస్థలు ఎంతవరకు పనిచేస్తున్నాయి? ప్రమాదం అనంతరం ప్రయాణికులు బయటపడేందుకు అవసరమైన సమయం, అవకాశాలు ఎంత? రహదారి మౌలిక వసతులు మరింత భద్రంగా ఉన్నాయా? అనే ప్రశ్నలను ముందుకు తెస్తోంది.

ఈ ప్రశ్నలకు సమాధానాలు దర్యాప్తు, సాంకేతిక పరిశీలన ద్వారా వెలుగులోకి రావాల్సి ఉంది.

కారు ఖరీదు ఎంత అన్నది కాదు.. ప్రమాద సమయంలో ప్రాణాలను ఎలా కాపాడుకోవాలన్నదే అసలు విషయం.

వేగం కంటే ప్రాణం ముఖ్యం.. గమ్యానికి త్వరగా చేరుకోవడం కంటే సురక్షితంగా చేరుకోవడమే అసలైన విజయం.

# మహిళా సాధికారత కోసం విహబ్ హ్యూమన్ ఏంట్రా

**తొలి సమయం మహబూబాబాద్ సెప్టెంబర్ 22**

మంగళవారం మహబూబాబాద్ కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో వీ హబ్ తెలంగాణ ప్రభుత్వ సంస్థ, రైజింగ్ అండ్ యాక్సిలేటింగ్, మైక్రో స్మాల్ మీడియం ఇండస్ట్రీ పర్ఫామెన్స్ ఉమెన్ యాక్సిలరేషన్ ప్రోగ్రామ్ నిర్వహించారు, మహిళ లను పారిశ్రామికవేత్తలుగా, సాధికారిక కోసం తెలంగాణ ప్రభుత్వం స్థాపించిన ప్రముఖమైన సంస్థ వీహబ్ ఉమెన్ ఏంట్రా ప్రె న్యూరస్, హబ్, ర్యాంపు మిషన్ యాక్సిలరేషన్ ప్రోగ్రాం నుంచి అమలు చేస్తుందని తెలిపారు భారత ప్రభుత్వ సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో వరల్డ్ బ్యాంక్ సహకారంతో నడిచే ప్రభుత్వ కార్యక్రమాలు తెలంగాణలోని 33 జిల్లాలలో మహిళల నేతృత్వంలో నడుస్తుంది అత్యధిక సామర్థ్యం



కలిగిన 300 ఎంఎస్ ఎమ్ఈ లకు సహకారం అందించబడుతుందని ఇందులో 140 సంఘాలను ఎంచుకొని వాటికి రెండు సంవత్సరాల నిర్మాణాత్మక కార్యక్రమాల ద్వారా సమగ్రమైన సహకారం అందిస్తుందని డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీమన్నారాయణ రెడ్డి, తెలిపారు. గౌరవ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ గారి ఆదేశాల మేరకు మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం జిల్లాలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాల ద్వారా సబ్సిడీలను అందించి వారికి వ్యాపార సబ్సిడీ బ్యాంకుల ద్వారా అందించి వారి ఆర్థిక సామర్థ్యాలను పెంచడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈరోజు జిల్లా వ్యాప్తంగా 200 మంది మహిళలకు శిక్షణ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, డి ఆర్ డి ఏ డి పి ఎం శ్రీకాంత్, పరిశ్రమల శాఖ సిబ్బంది మహేష్, లాలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవోను కలిసి సన్మానించిన శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు

**తొలి సమయం శ్రీరంగాపూర్ సెప్టెంబర్ 22**

ఈరోజు శ్రీరంగాపూర్ మండలం కేంద్రంలో లోని ఎంపీడీవో ఆఫీసులో బదిలీపై నూతనంగా వచ్చిన చెన్నయ్య ని శ్రీరంగాపూర్ మండల అధ్యక్షులు విష్ణు ముదిరాజ్ ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది .మరియు పలు సమస్యలపై అభివృద్ధి గురించి మాట్లాడడం జరిగింది . ఇట్టి కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల అధ్యక్షులు విష్ణు ముదిరాజ్, ఎంపీ ఓ రాజు మాజీ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ఎస్ రామచంద్రయ్య యాదవ్ ఉప సర్పంచ్ కళ్యాణికారి కాజా, రామరాజు ,వార్డ్ మెంబర్ శేఖర్ ,సమీర్, యాదగిరి ,వెంకటేష్ ,టైలర్ అంజి ,కాలమ్మూర్తి, తిరుపతయ్య,పాల్గొనడం జరిగింది



## గణపతి నవరాత్రి ఉత్సవాల్లో 20వార్డు నిరవధిక అన్నదాన కార్యక్రమం..



**తొలి సమయం మహబూబాబాద్ సెప్టెంబర్ 22**
గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహబూబాబాద్ మున్సిపాలిటీ కేంద్రంలో 20వ వార్డు పత్తిపాకలో అన్నదాన నిరవధిక కార్యక్రమంలో భాగంగా అన్నదాన కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహించారు ఈ సందర్భంగా నిర్వాహకులు రామరాజు యాకన్న మాట్లాడుతూ దేవుడి దయవలన నాకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం వలన ఎంతో ఆనందాన్నిస్తోందని. అన్నారు ఈ కార్యక్రమంలో రమేష్ నాగరాజు మంజుల శ్రీను వెంకటేష్ పవన్ సరితా రాహుల్ తదితరులు పాల్గొన్నారు

## వినోబాబా కాలనీలో ఘనంగా వినాయక అన్నదానం.

**కొర్లపాటి శివ కిరణ్.**



**తొలి సమయం, ఇల్లందు;సెప్టెంబర్, 22:**
ఇల్లందు: పట్టణంలోని 22వ వార్డు వినోబాబా కాలనీలో వినాయక ఉత్సవాల సందర్భంగా వినాయక కమిటీ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, పట్టణ సీఐ తాటిపాముల సురేష్ గౌడ్, కమిషనర్ సందీప్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. ఈ సందర్భంగా సీఐ సురేష్ గౌడ్ నిమజ్జన శోభాయాత్రలో నిబంధనలు పాటించాలని, డీజేలను పరిమిత శబ్దంతో వినియోగించాలని, విద్యుత్ తీగల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మద్యం సేవించి అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో 22వ వార్డు కౌన్సిలర్ కొర్లపాటి శివకిరణ్, ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీ పెద్దలు, యువత, భక్తులు పాల్గొన్నారు.

## బమ్మిడి శ్రీనివాస్ యాదవ్‌ను పరామర్శించిన యాదవ మహాసభ నాయకులు.



**తొలి సమయం, ఇల్లందు;సెప్టెంబర్, 22:**
బమ్మిడి శ్రీనివాస్ యాదవ్ మాతృమూర్తి బమ్మిడి విమల అనారోగ్యంతో మృతి చెందడంతో అఖిల భారత యాదవ మహాసభ నాయకులు ఆయనను పరామర్శించారు. డీసీసీబీ డైరెక్టర్, యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ విమల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. శ్రీనివాస్‌కు మనోధైర్యం కల్పిస్తూ, యాదవ మహాసభ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు, కోటయ్య, బండారి ప్రభాకర్, పొదిలి భూపతి, వాగదాని కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన నియోజకవర్గాలకు అధికంగా ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలి.



**తొలి సమయం, ఇల్లందు;సెప్టెంబర్, 22:**
ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సహచర గిరిజన ఎమ్మెల్యేలతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల తిరుమల శ్రీవారి దర్శనం చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రిని శ్రీవారి శాలువాతో సత్కరించి మహాప్రసాదం అందజేశారు.ఈ సందర్భంగా గిరిజన శాసనసభ నియోజకవర్గాలకు ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అధిక సంఖ్యలో ఇళ్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రిని కోరారు. కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో షెడ్యూల్ తెగల అభివృద్ధి పై తమిళనాడు సీఎం జోసెఫ్ విజయ్ తో ఎస్టీ జాతీయ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్..

**తొలి సమయం మహబూబాబాద్ సెప్టెంబర్ 22**
ఎన్ ఎస్ సి టి చైర్ పర్సన్ శ్రీ అంతర్ సింగ్ ఆర్య నేతృత్వంలో తమిళనాడు సీఎం జోసెఫ్ విజయ్ తో రాష్ట్రంలోని షెడ్యూల్ తెగల అభివృద్ధి సంక్షేమం మరియు రాజ్యాంగపరమైన రక్షణల సమర్థవంతమైన అమలుకు సంబంధించిన, కీలక అంశాల గురించి జరిగిన చర్చల్లో, ఎస్టి జాతీయ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ పాల్గొన్నారు, వీరితోపాటు డాక్టర్ ఆశ లక్రా మరియు జాయింట్ సెక్రెటరీ శ్రీ అమిత్ నిర్మల్ తో కలిసి పాల్గొన్నారు.



# తహశీల్దార్ కార్యాలయంలో ప్రతి పనికి ఓ రేటు..

**తొలి సమయం సూర్యాపేట /నూతనకల్ / సెప్టెంబర్ 21,**
స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వివిధ రెవెన్యూ పనుల నిమిత్తం వచ్చే రైతులు, స్థానికుల నుంచి పెద్ద మొత్తంలో లంచాలు డిమాండ్ చేస్తున్నారంటూ తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయానికి రావాలంటేనే భయపడుతున్న పరిస్థితి నెలకొందని పలువురు రైతులు, స్థానికులు వాపోతున్నట్లు సమాచారం.వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లు, నాలా కన్వర్షన్, నిషేధిత జాబితా నుంచి భూముల తొలగింపు, సాదా బైనామా అప్లికేషన్లు, క్రాప్ లోన్ ఉన్న భూముల విక్రయాలు తదితర వ్యవహారాల్లో డబ్బులు డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్లాట్ బుక్ చేసుకున్న సమయానికి రిజిస్ట్రేషన్ చేయకుండా కాలయాపన చేస్తుండడంతో దూర ప్రాంతాల నుండి వచ్చే వారు చాలా ఇబ్బందులు పడుతున్నట్లు సమాచారం.

**నాలా కన్వర్షన్‌కు రూ.30 వేలు డిమాండ్?**

గతంలో ములుగు జిల్లాకు చెందిన ఓ రైతు ఈ మండల పరిధిలోని ఓ గ్రామంలో సుమారు మూడు ఎకరాల భూమిని కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. అందులో ఒక ఎకరాన్ని కోళ్ల ఫారం కోసం ఉపయోగించేందుకు భూ భారతి ద్వారా నాలా కన్వర్షన్‌కు దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం. అయితే నాలా కన్వర్షన్ ప్రక్రియ కోసం సుమారు రూ.30 వేలు డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది.

**నిషేధిత జాబితా నుంచి తొలగించేందుకు లక్ష రూపాయలు?**

మండల కేంద్రానికి చెందిన ఓ మహిళా రైతుకు సంబంధించిన వ్యవసాయ భూమి పొరపాటున నిషేధిత జాబితాలో చేరిందని, దానిని జాబితా నుంచి తొలగించేందుకు మధ్యవర్తుల ద్వారా సుమారు రూ.లక్ష రూపాయలు డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది.

**9 గుంటల స్థలానికి లక్ష రూపాయలు డిమాండ్?**

మండల కేంద్రానికి చెందిన మరో వ్యక్తికి మెయిన్ రోడ్డులో



సుమారు 9 గుంటల ఇంటి స్థలం ఉంది, ఆ స్థలాన్ని వ్యవసాయ భూమిగా మార్చడం, అనంతరం వ్యవసాయ భూమి నుంచి నాలా కన్వర్షన్ చేయడం కోసం సుమారు రూ.లక్ష వసూలు చేసినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం..

**క్రాప్ లోన్ ఉన్న రైతులపై అదనపు డిమాండ్లు?**

చిన్న, సన్నకారు రైతులు ఆర్థిక అవసరాల కోసం తమ వ్యవసాయ భూమిలో కొంత భాగాన్ని విక్రయించేందుకు ప్రయత్నించినప్పుడు, స్థానిక బ్యాంకులో క్రాప్ లోన్ ఉన్న కారణంగా రిజిస్ట్రేషన్ పేరుతో రూ.5 వేలు డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.డబ్బులు ఇవ్వకపోతే ముందుగా క్రాప్ లోన్ పూర్తిగా చెల్లించి బ్యాంకు నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ , ఒరిజినల్ పట్టా పాస్ బుక్ తీసుకురావాలని చెబుతున్నట్లు సమాచారం.

**30 ఏళ్ల తర్వాత పట్టాలు వస్తే... డిజిటల్ సైన్ పేరుతో వసూళ్ల ఆరోపణలు**

ఇటీవల మండలంలోని పలువురు రైతులకు సుమారు 30 సంవత్సరాల క్రితం స్థానిక దొరల వద్ద కొనుగోలు చేసినప్పటికీ పట్టాలు లభించక ప్రభుత్వం అందించే వివిధ పథకాలకు అర్హత లేక నానా ఇబ్బందులు ఎదుర్కొన్న రైతులకు స్థానిక ఎమ్మెల్యే చొరవతో ప్రభుత్వం భూములకు పట్టాలు అందించే ప్రక్రియ చేపట్టింది.

స్థానిక ఎమ్మెల్యే ఈ సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించి, ముఖ్యమంత్రిని ఒప్పించడంతో పట్టాల పంపిణీకి మార్గం సుగమమైంది.
అయితే ఈ ప్రక్రియలో డిజిటల్ సైన్ పేరుతో రైతుల నుంచి గుంటకు రూ.500 చొప్పున అంటే ఎకరానికి 20 వేలు వసూలు చేస్తున్నట్లు స్థానిక రైతులు చర్చించుకుంటున్నారు. ఇవి ప్రభుత్వ ఖజానాకు చేరుతున్నాయా ? లేదా? మరెవరి జేబులోకైనా వెళు తున్నాయా? ఇదతంతా తహశీల్దార్ కి తెలిసే జరుగుతుందా ? లేక క్రింది స్థాయి సిబ్బంది చేతివాటమా??
ఈ మండలంలో సుమారు 1500 ఎకరాల భూమి స్థానిక దొరల వద్ద కొనుగోలు చేసి రైతుల వద్ద ఉన్నట్లు తెలుస్తోంది.

**ఫౌతి రిజిస్ట్రేషన్లకూ 'ఓ రేటు' ఉందంటూ గుసగుసలు!**

ఫౌతి రిజిస్ట్రేషన్లకు చాలాన తక్కువగా ఉండటం తో ఒక్కో రిజిస్ట్రేషన్‌కు సుమారు రూ.5 వేల చొప్పున డిమాండ్ చేస్తున్నారంటూ స్థానికుల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. వారసత్వం తదితర కారణాలతో చేపట్టే ఫౌతి రిజిస్ట్రేషన్ ప్రక్రియలో కూడా డబ్బులు చెల్లించాల్సి వస్తోందని కొందరు రైతులు ఆవేదన చెందుతున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టి వాస్తవాలను తేల్చాలని స్థానికులు కోరుతున్నారు.

**'ఇవన్నీ మచ్చుకు కొన్ని మాత్రమే' అంటున్న స్థానికులు, రైతులు.**

తహశీల్దార్ కార్యాలయంలో దాదాపు ప్రతి రెవెన్యూ పనికీ డబ్బులు డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయని, బయటకు చెప్పడానికి రైతులు , స్థానికులు భయపడుతున్నట్లు తెలుస్తోంది.తహశీల్దార్ కార్యాలయంలో లంచాల ఆరోపణలపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి, ఆరోపణల్లో వాస్తవం ఉంటే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రైతులు, స్థానికులు కోరుకుంటున్నట్లు సమాచారం.

# రైతుల భూములు, రహదారులపై నిరాధార ప్రచారం చేయొద్దు.

**తొలి సమయం, ఇల్లందు;సెప్టెంబర్, 22:**
ఇల్లందు: ఎన్నో ఏళ్లుగా రైతులు సాగు చేసుకుంటున్న భూములు, వారి పూర్వీకుల కాలం నుంచి వినియోగంలో ఉన్న మట్టి రహదారులపై వాస్తవాలు తెలుసుకోకుండా సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేయడం సరికాదని పలువురు పేర్కొన్నారు. రైతులు తమ పొలాలకు వెళ్లేందుకు మరమ్మతులు చేసుకుంటున్న పాత రహదారులపై అనవసర ఆరోపణలు చేయకుండా వాస్తవాలను తెలుసుకోవాలని సూచించారు.అదేవిధంగా గిరిజనుల పేరును ఉపయోగించి ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ప్రచారం చేయడం, ప్రభుత్వ అధికారులపై ఆధారాలు లేని ఆరోపణలు చేయడం సరికాదని పేర్కొన్నారు. అధికారులపై అవినీతి లేదా ముడుపుల ఆరోపణలు ఉంటే అందుకు సంబంధించిన ఆధారాలను సంబంధిత చట్టబద్ధ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.ఏదైనా సమస్య ఉంటే



సంబంధిత శాఖల అధికారులకు ఆధారాలతో ఫిర్యాదు చేసి చట్టబద్ధమైన మార్గంలో పరిష్కరించుకోవాలని కోరారు. ప్రజలకు వాస్తవాలను తెలియజేయడంలో మీడియా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, రైతులు, అధికారులు ఇబ్బందులకు గురయ్యేలా



నిరాధార ప్రచారాలకు దూరంగా ఉండాలని పలువురు కోరారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండే మీడియాను ఈ విధంగా అభాసపాలు చేయడం సరి కాదని ఆవేదన వ్యక్తం చేశారు.

# భద్రాచలంలో ఇల్లందు వినాయకుల నిమజ్జనం

**తొలి సమయం, ఇల్లందు;సెప్టెంబర్, 22:**
ఇల్లందు: చెరువులు, వాగులు, కుంటలు అడుగంటిపోయిన నేపథ్యంలో ఈ ఏడాది ఇల్లందు పట్టణంలోని వినాయక విగ్రహాలను భద్రాచలంలో నిమజ్జనం చేయనున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ కిరణ్ మిత్ర, కమిషనర్ సందీప్ తెలిపారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.గురువారం జరిగే నిమజ్జన కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. జేకేసీఆర్ క్లబ్ వద్ద మున్సిపాలిటీ ఆధ్వర్యంలో లారీలను ఏర్పాటు చేసి, ఆయా వార్డుల నుంచి విగ్రహాలను అక్కడికి తరలించి అనంతరం భద్రాచలానికి పంపనున్నట్లు చెప్పారు. సుమారు 120 వినాయక విగ్రహాలు నిమజ్జనానికి తరలివెళ్లనున్న నేపథ్యంలో లైటింగ్, మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నిమజ్జన కార్యక్రమాన్ని శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో విజయవంతం చేసేందుకు ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ జాఫర్, సైదులు మియా, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా ఖరీదైన ఈఎన్‌టీ శస్త్రచికిత్స.

**తొలి సమయం, ఇల్లందు;సెప్టెంబర్, 22:**
ఇల్లందు: ఆర్థిక ఇబ్బందులతో శస్త్రచికిత్స చేయించుకోలేక ఇబ్బందులు పడుతున్న 18 ఏళ్ల యువతికి ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రిలో ఖరీదైన ఈఎన్‌టీ శస్త్రచికిత్సను ఉచితంగా నిర్వహించారు. కడప జిల్లాకు చెందిన నారబోయిన మేఘన గత మూడేళ్లుగా ముక్కులో గాలి సరిగా ఆడకపోవడం, తరచూ తుమ్ములు, తలనొప్పితో బాధపడుతున్నారు. హైదరాబాద్‌లో వైద్యులను సంప్రదించగా సుమారు రూ.లక్ష ఖర్చయ్యే శస్త్రచికిత్స అవసరమని సూచించారు.ఆర్థిక పరిస్థితుల కారణంగా చికిత్స చేయించుకోలేని మేఘన కుటుంబ సభ్యులు డీసీహెచ్‌ఎస్ డాక్టర్ రవిబాబును సంప్రదించగా, ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రిలో ఈఎన్టీ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. దీంతో మేఘనను ఇల్లందు ఆసుపత్రికి తీసుకురాగా, ఈఎన్టీ వైద్యురాలు డాక్టర్ రవి తేజస్వి పరీక్షలు నిర్వహించి (Septoplasty, Bilateral Partial Inferior Turbinoplasty with Right Conchoplasty )శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు.ఉచితంగా శస్త్రచికిత్స అందించడంపై మేఘన మేనమామ వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డీసీహెచ్‌ఎస్ డాక్టర్ రవిబాబు, ఆసుపత్రి సూపరింటెండెంట్ వైద్యురాలు డాక్టర్ రవి తేజస్వి, ఆసుపత్రి సిబ్బందిని అభినందించారు.



# గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలి..

**విశ్వహిందూ పరిషత్ మానుకోట జిల్లా శాఖ..**
తొలి సమయం మహబూబాబాద్ సెప్టెంబర్ 22
గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలని మానుకోట విశ్వహిందూ పరిషత్ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ నరేష్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలని సంతకాల సేకరణ కార్యక్రమం చేశామన్నారు, జై శ్రీరామ్ హిందూ సంస్కృతిలో దేవుళ్ళందరూ గోమాతలో కొలువై ఉన్నారు అన్నారు వాటి విశిష్టతను గుర్తించి గోమాతగా అభివర్ణిస్తారు అన్నారు అందుకే ఎంతో భక్తితో ఇస్తామని అన్నారు నేడు గోవులకు రక్షణ లేకుండా ఉండడం మరియు కబేలాలకు తరలి వెళ్లడం ద్వారా గోసంతతిని పెంపొందించడానికి గోసమ్మ ఆహ్వాన అభియాన్ ద్వారా గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలని మానుకోట విశ్వహిందూ పరిషత్ ద్వారా సంతకాల సేకరణ కార్యక్రమం చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వ హిందు



పరిషత్ కు సంబంధించిన సహా అధ్యక్షులు శ్రీ మైస రోహిత్ కుమార్ మాతృశ్రీ సంయోజక శ్రీమతి మల్లేశ్వరి గో సంరక్షణ శ్రీ ప్రభాకర్ బజరంగ్దళ్ సంయోజక్ శ్రీ నరేందర్ సంగతిన మంత్రి శ్రీ లక్ష్మయ్య పాల్గొన్నారు

